Regd. No. H 18

విడిప్రతి 0-30 పై.

5-9-69 శుక్రవారం

మార్చబడినది:-

షా ఫీ స్టోర్సు

ఫోన్ : 746

నెం. 16, చెంచురామానాయుడుబిల్డింగ్సు సుబేదారుపేట - నెల్లూరుకు మార్చబడినది. మా ఖాతాదారులు గమనించి మాకు తగు ప్రోత్సాహము నిస్తారని కోరుతున్నాము.

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 41 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 36

7-9-69 తేది
ఆదివారము నుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో

Second World War
In Walls of Hell

రెండవ ప్రపంచయుద్ధం

# పక్షం రోజుల్లో తీవ్రమైన మార్పులు?

## తెలంగాణావాదుల ఆందోళన- సంజీవరెడ్డిగారి మకాం రాష్ట్రనాయకత్వానికి శుభసూచకాలు కావు!

( మా హైదరాబాదు విలేఖరి )

ఆంధ్ర - తెలంగాణా రాజకీయాలు మొత్తంమీద పాకాననడుతున్నాయి. తెలంగాణా ప్రజాసమితి నాయకులను హైకోర్టు విడుదలచేయడం, వారికి రాజధాని పౌరులిచ్చిన ఘనమైన స్వాగతం, వారంతా రోజా ఉమ్మడిగా ఒకేసారి శాసనసభలో ప్రవేశించడం, గంటా గంటన్నర వారికి తోచినవిధంగా గలభాచేయడం- ఇవన్నీ ఒకఎత్తు. నీలం సంజీవరెడ్డిగారు రాష్ట్రపతి ఎన్నికలో తమకుకలిగిన ఓటమిప్రభావం ఏమాత్రం కనిపించనీయకుండా, ఎంతో నిగ్రహంతో, తాపీగా హైదరాబాదువచ్చి, అటు ప్రధానమంత్రిని, ఇటు సిండికేటును విమర్శించకుండానే, వారిపట్ల వారి ప్రవర్తనపట్ల తమకు కలిగిన పిహ్యమైన భావాన్ని వ్యక్తంచేయడం- వ్యగ్రమమైన ఇల్లూరులో రెండుమాసాలపాటు 'తపస్సు' చేస్తామని ప్రకటించినందువల్ల రాష్ట్ర రాజకీయాల్లో కలగుతున్న సంచలనం మరొక ఎత్తు.

ప్రజాసమితి నాయకుల విడుదల, వారి కార్యకలాపాల కారణంగా, తెలంగాణామంత్రులు, ప్రజలముందు కళావిహీనులైపోయారంటే అతిశయోక్తికాదు.

హైకోర్టు తీర్పులు రాకముందే, రాష్ట్ర



ప్రభుత్వమే ధోరవతీసుకొని వీరిని విడుదలచేసి, ఎన్నిమిది మాసాలుగా నిరాకరింపబడిన పౌరసత్వ హక్కులను పునరుద్ధరించివుంటే, పరిస్థితి మరొక విధంగా వుండేది. అలాకాక వీరిపై ప్రభుత్వం మోపిన నేరాలు నిరాధారాలని న్యాయమూర్తులు పేర్కొని వారందరినీ విడుదల చేస్తూవుండడంవల్ల ప్రజలదృష్టిలో వారు వీరులుగా నిలచిపోయారు. మంత్రులు, ముఖ్యంగా తెలంగాణా మంత్రులు నేరస్తులుగా ద్రోహులుగా భావించబడు తున్నారు. ఇప్పటి ప్రజాధోరణి, ఆగ్రహం చూస్తే వీరికి మళ్ళీ రాజకీయంగా మంచి స్థితి తెలంగాణాలో పుట్టడం అనంతవమని తోచకమానదు.

ఏమైనా అటు ప్రత్యేక రాష్ట్రవాదులకు ఇటు ముఖ్యమంత్రిని అనుయాయులకు రాష్ట్రంలో-తెలంగాణాలో, సాధారణ పరిస్థితి ఏర్పడడం ఇష్టంగా తోచడంలేదు. తెలంగాణావాదుల ఆందోళన, సంజీవరెడ్డిగారి కార్యకలాపాలు, కనీసం రాష్ట్రంలో ఆయన కొంతకాలం వరుసగా ఉండడం ప్రస్తుత ప్రదేశ్ కాంగ్రెస్ నాయకత్వానికి శుభసూచకంగా కనిపించడంలేదు.

బ్రహ్మానందరెడ్డిగారు మొదటినుండి దేన్నిగురించి భయపడుతున్నారో, ఏది జరగగూడదనుకున్నారో అదే జరిగింది. సంజీవరెడ్డిగారు ఢిల్లీలోనే వుండాలి, ఏదో ఉద్యోగంలో వుండాలి, లేకపోతే వారి దృష్టి అనక్తి స్వరాష్ట్రంపై ప్రసరిస్తాయి, ఇది తనకు ప్రమాదకరమని ఆయన అభిప్రాయం. అందుకే ఇందిరాగాంధీ, క్రితం సార్వత్రిక ఎన్నికల అనంతరం, కేంద్ర ప్రభుత్వంలో సంజీవరెడ్డిగారిని చేర్చుకొనకపోతే, అలా చేయవద్దని గట్టిగా బ్రహ్మానందరెడ్డిగారు పట్టుబట్టారు. చివరికి కాదంటారనే ఆశతో లోకసభ సభాపతి పదవిని ఆయనకివ్వడం జరిగింది. అందులో ఆయన బాగా రాణించారు, తమ ప్రత్యర్థులందరికీ ఆశ్చర్యాన్ని కలిగించారు.

ఇప్పుడేమో ఢిల్లీలో నిరుద్యోగియై సంజీవరెడ్డిగారు స్వరాష్ట్రం తిరిగి వచ్చారు. రాజధానిలో బేగంపేటలో నిర్మించుకున్న స్వంతనివాస గృహంలో ప్రవేశించారు. రెండు మాసాలపాటు ఇల్లూరులో వుంటానంటున్నారు.

ఈ పరిస్థితి వల్ల కలిగే ఫలితం ఒకటి. రాష్ట్రంలో సంజీవరెడ్డి అనుయాయులేకాక, బ్రహ్మానందరెడ్డి పట్ల అసంతృప్తి చెందినవారంతా ఏకమవుతారు- అవుతున్నారు. మంత్రివర్గ విస్తరణ ముఖ్యమంత్రికి లాభంకంటే నష్టాన్నే అధికంగా కలిగించింది. విశాఖలో, శ్రీకాకుళం, పశ్చిమగోదావరి, గుంటూరు, రాయలసీమ జిల్లాల్లో, శాసనసభ సభ్యులు పలువురు తమ అసంతృప్తిని బాహాటంగా వ్యక్తం



ఢిల్లీ రాజకీయాలనుండి రాష్ట్ర రాజకీయాలకు-

చేస్తున్నారు. పైగా పార్టీ క్రమశిక్షణ కూడా బాగా బలహీన పడింది. ఇందుకు ప్రధానమంత్రి ఎంతవరకు దేశం మొత్తం మీద బాధ్యురాలో, రాష్ట్రంలో బ్రహ్మానందరెడ్డిగారు కూడా అంత బాధ్యులని వేరే చెప్పనక్కరలేదు.

శాసనసభ ఇప్పటు సమావేశం సాఫీగా జరిగిపోయే సూచనలు కనిపించడంలేదు. వచ్చే పదిహేను ఇరవైరోజుల్లో తీవ్రమైన మార్పులు సంభవమని పలువురు రాజకీయ జ్యోతిష్కులు జోస్యంచెబుతున్నారు.

---

నెల్లూరులో అత్యుత్తమమైన
లాడ్జింగ్ హోమ్
అలంకార్
(వీరకండిషన్డు)
అధునాతన సౌకర్యములుగల గదులతో అమర్చబడినది.
కాపువీధి - నెల్లూరు.

నాణ్యతకు - మన్నికకు ప్రఖ్యాతి గాంచిన
మఫత్‌లాల్ వస్త్రములకు నెల్లూరుపట్టణములో
మిల్లువారి అనుమతి పొందిన
మఫత్‌లాల్ గ్రూపుమిల్సు
★★★★ షో రూమ్ ★★★★
ట్రంకురోడ్డు (ఆంధ్రబ్యాంకుప్రక్కన) నెల్లూరు
దయచేయ ప్రార్థన
ఇది ఒక్కటియే మిల్లువారిచే
అనుమతిపొందిన షాపు
ఇచ్చటనే నమ్మకముగా అన్ని వస్త్రములు మిల్లురేట్లకే లభించును.
అన్యథా జరుగు ప్రకటనలు చూచి నమ్మవద్దు
— అనుమతిపొందినవారు తొండెపు బ్రదర్స్.

